



# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 06 డిసెంబర్ 2025 - పేజీలు 9




# అమ్మగా మారిన కలెక్టరమ్మ



- లక్ష్యం దిశగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి
- విద్యార్థులూ ఫోన్ వినియోగించవద్దు...
- బాల్య వివాహాలు అరికడతామని ప్రతిజ్ఞ
- జిల్లాలోని 1049 పాఠశాలలు,
- జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

4 లో

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అమ్మదనం యొక్క కమ్మదనం తెలిసిన వ్యక్తి... అమ్మ అంటే ఒక అనురాగం.. ప్రేమ.. ఆప్యాయతలు పంచి పెట్టే మాతృ మూర్తి. ఒక మహిళగా... అమ్మగా .. కలెక్టర్ అనేది పెద్ద ఉద్యోగం అయినా మాతృ ప్రేమ మాధుర్యం తెలిసిన వ్యక్తిగా స్టాల్ బాలికల పాఠశాలలో బాలికలకు ఆ మాధుర్యాన్ని చిన్నారులకు అందించారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. గుంటూరు స్టాల్ బాలికల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఒక్కో విద్యార్థిని అక్కున చేర్చుకుని నా చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదిక (హెూలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డు) ను తెలియజేయాలని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను ఉద్దేశించి "మీరు ఏమి చేయాలి" అని అడిగారు. చదువు కోవాలని చెప్పగా, " మీకు భవిష్యత్ లో ఏమి కావాలో లక్ష్యం ఉందా" .. " ఎంత మంది డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసులు, న్యాయవాదులు, కలెక్టర్లు, టీచర్లు అవ్వాలనుకుంటున్నారు?" అని ఆరా తీసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

## 'ఒక తల్లిగా నా బిడ్డల ప్రగతి తెలుసుకొనుటకు వచ్చాను'

"ఒక తల్లిగా నా బిడ్డల ప్రగతి తెలుసుకొనుటకు వచ్చాను". చిన్నారులతో కలవడం సంతోషంగా ఉందన్నారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. విద్యలో కొత్త మార్పులు ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. సంపూర్ణ ప్రగతి నివేదికలో విద్యార్థి సమగ్ర నైపుణ్యాలు, భావోద్వేగాలు నమోదు జరుగుతుందన్నారు. పరీక్షలలో ఫార్మాటివ్ అసెస్మెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు. మైండ్ కు చాలా పవర్ ఉందని.. ఏమి అనుకుంటే దానిని సాధిస్తుందని చెప్పారు.



## విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి

- చిన్నారులతో కలసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి, జిల్లా కలెక్టర్
- అంగలకుదురులో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల

**తెనాలి, మేజర్ న్యూస్:** ప్రపంచంతో పోటీ పడాలని విద్యార్థులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు

4 లో

# పల్నాటి చరిత్రను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనందరిది

- ప్రతి ఏటా డిసెంబర్ 5న నాయకురాలు నాగమ్మ జయంతి
- టిటిడి బోర్డు సభ్యులు జంగా

దాచేపల్లి, మేజర్ న్యూస్: పల్నాడు చరిత్ర ను కాపాడుకోవాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని, ప్రపంచ మొట్టమొదటి మహిళా మంత్రిణీ నాయకురాలు నాగమ్మ జయంతి ప్రతి ఏటా డిసెంబర్ 5 వ తేదీన జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, టిటిడి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు.శుక్రవారం నాయకురాలు నాగమ్మ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నాగమ్మ సర్కిల్ వద్ద ఉన్న నాయకురాలు నాగమ్మ విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి జంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సుమారు 1200 సంవత్సరాల క్రితం పల్నాడు ప్రాంతంలో మంత్రిణిగా చేసిన ఆమె గామాలపాడు గ్రామం లో చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం నిర్మించారు.పల్నాటి చరిత్ర కు పునర్ వైభవం తీసుకువచ్చేందుకు మల్లిఖార్జున స్వామి స్వామి దేవాలయ ప్రాంగణంలో అనేక దేవాలయాలను జీర్ణోద్ధరణ చేయటం జరిగిందన్నారు.అధేవిదంగా చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం



నాయకురాలు నాగమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జంగా, కూటమి నాయకులు

ప్రాంగణాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు స్థానిక శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు,నర్సారావుపేట లోక్ సభ

4 లో

# గుంటూరు నగరంలో తిరుప్పాణాళ్వార్ తిరునక్షత్ర వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నిత్యదాస సాంప్రదాయ పరిరక్షణా సమితి ( తిరుప్పాణీయం) వారిచే గుంటూరు నగరంలోని చుట్టుగుంట శ్రీశ్రీశ్రీ పోలేరమ్మతల్లి దేవస్థానం నందు తిరుప్పాణీయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రనలుమూలల నుంచి సుమారు 300 మందికి పైగా నిత్యదాస అర్చక పురోహిత హరిదాసులు పాల్గొని, సామూహిక సంకీర్తనాగానముతో , ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో శ్రీవైష్ణవ ఆళ్వారులలో ఒకరైన తిరుప్పాణాళ్వార్ వారికి తిరునక్షత్ర వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సకల కళాకారుల సంక్షేమ సంఘ నాయకులు విచ్చేసి, 155 మంది హరిదాసులకు కళాకారుల గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సకల

4 లో

# వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేసిన కూటమి ప్రభుత్వం

– డా. ఆలా వెంకటేశ్వర్లు,
రాష్ట్ర కన్వీనర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన పీజీ సీట్లను అమ్మకానికి పెట్టడం దారుణమని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈనెల 5వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు చేశారు. ఈ సందర్భంగా ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన 5 వైద్య కళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ కేటాయించిన 60 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లను ప్రతిభ

4 లో

# మిరప, ఆయిల్ ఫామ్ సాగులో రైతులకు శిక్షణ



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని పిన్నెల్లి, మాచవరం గ్రామంలో మిరప , ఆయిల్ పామ్ సాగులో సమగ్ర పోషక యాజమాన్యం , సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త , హెడ్, జంగా మహేశ్వరపురం గురజాల నుండి డాక్టర్ వి. సైదా నాయక్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ హాజరైనారు. మిరపలో రసం పీల్చే పురుగులైన నల్ల తామర పురుగు,తెల్ల దోమ,నల్లి, పెను బంక నివారణ , తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నల్ల తామర పురుగు నష్టపరిచే విధానము తల్లి పిల్ల పురుగులు ఆకు అడుగుభాగాన గుంపులుగా చేరి రసం పిలిచి నష్టాన్ని కలుగజేస్తాయి అన్నారు. దీని వల్ల ఆకులపై బొబ్బర ఏర్పడి ఆకులు అంచులు పైకి ముడుచుకుపోతాయన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక చిన్నవిగా అవటం,మొక్కలు గిడసబారటం, పూతరాలడం,పూత పిందెలుగా మారకపోవడమే కాకుండా ఆకులు ఇటుక రంగులోకి మారుతాయి సాధారణంగా ఆశించే తామర పురుగుల కన్నా భిన్నమైన పురుగులు మిరప పూతలో 15 నుండి 20 వరకు వరకు ఉండి పూతలోని పుప్పొడి మరియు ఆకులలోనే రసమును పేల్చి నష్టపరుస్తాయన్నారు.దీని నివారణకు ఎకరానికి 10 పసుపు రంగు అట్టలు మరియు 10 నీలం రంగు బట్టలు పొలంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎసిటమాప్రిడ్ 0.2 గ్రా లేదా స్పినోసాడ్ 0.25 మీ లీ మరియు ఫిప్రోనిల్ 2 మీ లీ లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాల్లాన్నారు. పైన తెలిపిన క్రిమిసంహారక నాశకాలతో పాటుగా వేప నూనెను కూడా పిచికారి చేయాలన్నారు. అలాగే కాయకుళ్ళు లేదా కొమ్మ ఎండు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రాములు లేదా అజాక్సీస్ట్రోబిన్ 1 మీ లీ లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు.అలాగే ఆకుమచ్చ తెగులు కనిపించినట్లయితే 1 గ్రాము స్టెప్టోసైక్లిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని పిచికారి చేసి తెగుళ్లను అరికట్టాలన్నారు. పామ్ ఆయిల్ తోటలో రైతులు ధృవీకరించిన నాణ్యమైన నాట్లను మాత్రమే నాటాలన్నారు. డ్రిప్ సిస్టమ్ ఉపయోగించి నీటి నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. నేల పరీక్ష ఆధారంగా ఎన్పికే ఎన్ . పి.కే. మైక్రోన్యూట్రియంట్లు 4 విడతలుగా ఇవ్వాలి. రైనో బీటిల్ , రెడ్ పామ్ వీవిల్ నియంత్రణకు ఫేరొమోనే ట్రాప్స్ అమర్చాలన్నారు. కలుపు నియంత్రణ, వ్యాధి నివారణ, తోట పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.మండల ఉద్యాన అధికారి అంజలి మాట్లాడుతు రైతలకి డ్రిప్ మరియు స్ప్రింక్లర్ల రాయితీ,ఆయిల్ పామ్ సాగు మరియు రాయితీ మరియు ఉద్యాన శాఖ తరుపున వచ్చే రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్పామ్ ఫీల్డ్ స్టాఫ్ నాగేంద్ర , నాగరాజు,ఉద్యాన సహాయకులు, సాగర్ బాబు, ప్రభాకర్ రెడ్డి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు జానీ భాష మరియు ప్రియాంక మ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ కరపత్ర ఆవిష్కరణ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** ఈనెల 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు సిఐటియు 18 వ జాతీయ మహాసభలు పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు పిడుగురాళ్ల పట్నంలోని బంగ్లా సెంటర్ వద్ద మున్సిపల్ కార్మికుల సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు రోజులు పాటు విశాఖపట్నంలో కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల మీద, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులకు గుదిబండగా మారిన వర్క్ ఔట్సోర్సింగ్ విధానాన్ని వెనుక తీసుకోవాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం కార్మికుల సమస్యలపై చర్చించి కర్తవ్యాల రూపొందిస్తారని, చివరి రోజు జనవరి 4వ తేదీ జరిగే గొప్ప ర్యాలీ ,బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ శిలార్ మసూద, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు తెలకపల్లి శ్రీనివాసరావు, కార్మికులు, భక్తులు రామారావు, మార్తమ్మ, సుజాత, బత్తుల అనిల్ కుమార్, కంప సాగర్ బాబు, పరమేశ్వరరావు, గుంటి నాగేశ్వరరావు, కొమర గురవయ్య, దేవుళ్ల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు తల్లిదండ్రులే శక్తి




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న"మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0" కార్యక్రమంలో భాగంగా, గుంటూరు స్థంబాలగరువు లోని పుల్లయ్య – మహాలక్ష్మమ్మ మునిసిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ . ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... పిల్లల చదువు, ప్రగతి, ప్రతిభ వంటి ప్రతి అంశంలో తల్లిదండ్రులు పాత్ర ఎంతో ముఖ్యమైనది. ఆంధ్రప్రదేశ్ విద్యా రంగాన్ని సమూలంగా మార్చి, దేశంలోనే అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు విస్తృతమైన సంస్కరణలను అమలు చేస్తున్నారు. లోకేష్ నేతృత్వంలో విద్యార్థులకు %ఇా×%, రోబోటిక్స్, కోడింగ్, డేటా సైన్స్ వంటి భవిష్యత్ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఆధునిక సబ్జెక్టులను నేర్చుకునేలా విద్యా విధానాన్ని రూపకల్పన చేస్తున్నారు. తల్లిదండ్రులు నేరుగా పాఠశాలలతో, అధికారులతో మాట్లాడి తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకోవడం చాలా ఉపయోగకరమని, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిరంతరం కొనసాగించడం అభినందనీయమని మన్నవ అన్నారు.

## విద్యా వ్యవస్థను కూడా ఆదాయ వనరుగా మార్చుకున్న ఘనత గత వైసిపిది

**– కొమ్మాలపాటి శ్రీధర్**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందని పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రాకతో ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, విద్యా%డ% ఐటీ శాఖామంత్రి వర్యులు నారా లోకేష్ ఆలోచనా విధానాంతో రాష్ట్రం అభివృద్ధి పదం వైపు పరిగెడుతుంది. విద్యా వ్యవస్థను కూడా ఆదాయ వనరుగా మార్చు కున్న ఘనత గత వైసిపి పాలకులకు దక్కు తుంది. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తూ పిల్లల తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తుందన్నారు. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు సలహాలతో వారి ఉజ్వల భవిష్య త్తుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది. కార్పొ రేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుం ది. కూటమి ప్రభుత్వం పాఠశాలవిద్యార్థులకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి వారి తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తుంది. విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవా త్మక మార్పులు తీసుకొచ్చారు. మన రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని తెలియజే శారు.

## స్కూల్ అసిస్టెంట్ సుబ్బారావుపై సస్పెన్షన్ వేటు

**– విద్యాశాఖాధికారి సి.వి. రేణుక**

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రభుత్వము వారి ఉత్తర్వుల ననుసరించి రాష్ట్రంలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశము లో భాగముగా గుంటూరు నగరంలోని యస్.కె.బి.యం. మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, ఎ.టి. అగ్రహారం నందు సదరు సమావేశము జరుగుతున్న సమయంలో పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ (గణితం) భోధించుచున్న ఉపాధ్యాయుడు యం.పి. సుబ్బారావు అదే పాఠశాల నందు 6వ తరగతి చదువుచున్న విద్యార్థులపై విద్యా హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘించి చేయి చేసుకొనుట, గిచ్చుట, బూటు కాలుతో త్రొక్కి అమానుషముగా ప్రవర్తించిన కారణముచే సంఘటనను తీవ్రమైనదిగా భావించి సదరు ఉపాధ్యాయుడిని విధుల నుండి వెంటనే తొలగించటమైనదని, ఈ సంఘటన పై తదుపరి శాఖాపరమైన విచారణకు ఆదేశించటమైనదని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక తెలియజేశారు.



## ఆధునిక సాంకేతికను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి: ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తోంది ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలిలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లితండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాత్నులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతున్నదని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులకు బోధన జరుగుతున్నదని చెప్పారు. కాలానికనుగుణంగా విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి ఆధునిక టెక్నాలజీతో లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు, ఎంఈవో మేకల లక్ష్మీనారాయణ, పలువురు టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగ్యస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యం

**– తురక వీరస్వామి మార్కెట్ యార్డ్ చైర్మన్**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని కూటమి నాయకులు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోనే మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, బడివైపు ఒక అడుగు అనే నూతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ త్వరగా వీరస్వామి మాట్లాడుతూ.. ఈ పాఠశాల నుండి ఎంతోమంది ఉన్నత చదువులు చదివి డాక్టర్లు ఇంజనీర్లు అయ్యారన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని, వారికి ఇష్టమైన విద్యనే చదివించాలన్నారు. పాఠశాలలో టీచర్ల పరిస్థితి ఆదుకునే అందుకు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేస్తుందన్నారు. విద్యార్థులు చక్కటి క్రియేటివిటీతో వినూత్నంగా ఆలోచిస్తూ సత్ఫలితాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, గురజాల




నియోజకవర్గం అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ ఆలీ, మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తురక బాలకృష్ణ, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ షబ్బీర్, చల్లగుండ్ల రూబెన్, ఆత్మకూరి కాశీ, హై స్కూల్ హెడ్ మాస్టర్ చల్లగుండ్ల శంకర్ నారాయణ, నకరికంటి శివప్రసాద్ నాయుడు, బిజిలి వెంకట్రావు, జమ్మిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలి



– డి.ఐ.ఇ.పి.సి సమావేశంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వివిధ పథకాలు క్రింద మంజూరైన యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా పారిశ్రామిక , ఎగుమతుల ప్రోత్సాహక మండలి (డి.ఐ.ఇ.పి.సి) సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎపిఐఐసి భూములకు సంబంధించిన దస్త్రాలు త్వరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాటు చేస్తున్న యూనిట్లకు రుణాలు అందించడంలో బ్యాంకులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయడం జరుగుతుందని, వాటికి రుణాలు మంజూరు చేసి యూనిట్లు ప్రారంభం కావడానికి సహకరించాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ గత నెల రోజుల కాలంలో 1047 దరఖాస్తులు అందగా 969 దరఖాస్తులకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వహక ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, పర్యాటక శాఖ అధికారి రమ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత. చెన్నం శెట్టి వెంకటేశ్వర్లు నవరత్న కుమారి దంపతు. లు విరాళం అందజేశారు. గుంటూరు వాస్తవ్యులు. చెన్నం శెట్టి వెంకటేశ్వర్లు నవరత్న కుమారి దంపతులు లక్ష 02,555 రూపాయలను ఆలయ అభివృద్ధికి అందజేశారు .ఆలయ మర్యాదలతో వెంకటేశ్వర్లు నవరత్న కుమారి దంపతులను ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటంను తీర్థప్రసాదాలను అందజేశారు..

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** డిసెంబర్ 6 7 తేదీల్లో కడపలో జరుగు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆరో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ పురవీధుల్లో ప్రచారం చేస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకుడు లోకం భాస్కరరావు తెలిపారు. కడపలో జరుగు ఆరవ రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యురాలు గుంటూరు జిల్లా ఇన్చార్జి ఆర్ నాగమణి, జిల్లా కార్యదర్శి ఎం.పి.రాందేవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు లోకం భాస్కరరావు, గోపాల్, యూసుఫ్, కోటి, వెంకటేష్ ఆంజనేయులు, గోపి, సోమశేఖర్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా రామారావు నియమకం



– బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారతీయ జనతాపార్టీ స్థానిక జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా తురకా రామారావుకి బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు నియామకం పత్రం అందజేయటం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఓబీసీ లకోసం ఎనలేని కృషి చేస్తున్నారు వారికోసం అనేక పథకాలను రూపొందించి బడుగు బలహీనా వర్గాలకోసం అనేక పథకాలను వారికీ అందిస్తున్నారు. ఈ పథకాలను ఓబీసీ లకు అందె విధముగా భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చాని బలోపేతం చేయాలని చెరుకూరి తిరుపతిరావు కోరడం జరిగింది. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గా నియామకమైన తురకా రామారావు మాట్లాడుతూ అహర్నిశలు శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్రములో గాని కేంద్రంలో పథకాలన్నీ ప్రజలకు చేరేవిధముగా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. నా నియామకానికి అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ గారికి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్ కి గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకి ధన్యవాదములు తెలియ చేస్తున్నాను. ఈకార్యక్రమంలో తుల్లిమిల్లి రామకృష్ణ, నారాయణరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, కోవెలకారు రాకేష్ జీ, భాను కిషోర్ తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన రామారావుకి శుభాకాంక్షలు తెలిపారు.



# తెనాలిలో ప్రారంభమైన అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు తెనాలిలోని జేఎంజే కళాశాలలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. నాకౌట్ కమ్ లీగ్ పోటీలలో తొమ్మిది జట్లు పాల్గొన్నాయి. యూనివర్సిటీ వర్సెస్ బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల మధ్య జరిగిన పోటీలో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల గెలుపొందింది. ఆర్ వీ ఆర్ వర్సెస్ బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మధ్య జరిగిన పోటీలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు గెలుపొందింది. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వర్సెస్ ఏసీ కళాశాల మధ్య జరిగిన మ్యాచ్ లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల జాతి గెలుపొందింది. జేఎంజే వర్సెస్ సెయింట్ అన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో జేఎంజే కళాశాల గెలుపొందింది. జేఎంజే వర్సెస్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల మధ్య జరిగిన పోటీలో జేఎంజే కళాశాల గెలుపొందింది.

# ఎప్పటికప్పుడు పిల్లల పురోగతి తెలుస్తోంది

–మెగా పెరెంట్స్ మీటింగ్‌లో నాయకులు



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ వలన చదువు లో తమ పిల్లల పురోగతి తెలుసుకునేందుకు తల్లిదండ్రులకు మంచి అవకాశం అని తెదేపా సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని కేసానుపల్లి కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి అరుణ అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో విధ్యార్థినీలు పలు యాక్టివిటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ తో ఆత్మీయ సమావేశంలో విద్యలో వారి పిల్లల పురోగతి ని తల్లిదండ్రులకు వివరించారు. ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు రేణుకా, కూటమి నాయకులు నెల్లూరి రామకోటయ్య,కోట సాయన్న తోట నాగేశ్వరరావు, గ్రామ పెద్ద గడిపూడి సాంబశివరావు, విధ్యార్థినీల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్ కోసం.. బడి వైపు ఒక అడుగు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్: తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాల పిడుగురాళ్ల నందు జరిగింది. పిల్లల బంగారు భవిష్యత్ కోసం.. బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో తల్లిదండ్రులను విద్యార్థులు తమ కాలేజీ లోకి స్వాగతం పలుకుతూ.. పూల వర్షం కురిపిస్తూ.. వారిని కాలేజీలోకి ఆహ్వానించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎంవి నరసయ్య కళాశాల నివేదికను సమర్పించారు. కళాశాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. సూర్య సెమ్ ఎండీ నరేంద్ర మాట్లాడుతూ కార్యక్రమం వలన తల్లిదండ్రులు విద్యార్థులు తమ బాధ్యతలు గుర్తించి భవిష్యత్తును చదువు ద్వారా బాగు చేసుకునే విధంగా ప్రభుత్వం అందించిన ఈ అవకాశం సమాజ అభివృద్ధిలో కీలకమైనదన్నారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు పాండురంగ శ్రీను, జనసేన నాయకుడు కామిశెట్టి రమేష్ డి రవీంద్ర కుమార్, జూనియర్ కాలేజీ కామర్స్, వి మధుబాబు జూనియర్ కాలేజీ తెలుగు, పి బాబురావు జూనియర్ కాలేజీ హిస్టరీ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# వాలీబాల్ గ్రౌండ్‌కు ఎల్ఈడి లైట్ల అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు సహకారంతో నిడమర్రులోని బాబు జగ్జీవన్‌రామ్ యూత్‌కు వాలీబాల్ ఆడుకోవడానికి అవసరమైన రూ.20 వేల విలువైన ఎల్ఈడి లైట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడా స్ఫూర్తి వైపు వెళ్లే విధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా సదుపాయాల విస్తరణ, యువ క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, క్రీడా సామగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. యువతలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు భావన పెంచే దిశగా ఈ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెపోగు రాజీవ్, వాడకొప్పు ఆనంద్, కట్టెపోగు ఏసుబాబు, మహేంద్ర, రాజు, గోవర్ధన్, పౌలురాజు, వెంకట్, పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# లగడపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్‌లో మెగా పి.టి.ఎం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్ డే ( మెగా పి టి ఎం 3-0) ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల ప్రోగ్రెస్, మరియు విద్యార్థులపట్ల తల్లి దండ్రులు తీసుకోవలసిన చర్యలు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం తరుపున అందుతున్న సదుపాయాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాటిబండ్ల శిరీష,గ్రామ పెద్దలు వట్టికూటి శివరామ కృష్ణయ్యగారు,పూర్వ విద్యార్థి చిల్లపల్లి సత్యం,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,వైద్య సిబ్బంది ఖలిదా హస్సాన్ ,విద్యార్థుల తల్లిదండ్రులు,పాల్గొని జయప్రదం చేశారు.కార్యక్రమం మండలం లగడపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్ డే ( మెగా పి టి ఎం 3-0) ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల ప్రోగ్రెస్, మరియు విద్యార్థులపట్ల తల్లి దండ్రులు తీసుకోవలసిన చర్యలు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం తరుపున అందుతున్న సదుపాయాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాటిబండ్ల శిరీష,గ్రామ పెద్దలు వట్టికూటి శివరామ కృష్ణయ్యగారు, పూర్వ విద్యార్థి చిల్లపల్లి సత్యం,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఖలిదా హస్సాన్ ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

# అమ్మగా మారిన కలెక్టరమ్మ



**మొదటి పేజీ తరువాయి**

జిల్లాలో 1049 పాఠశాలలతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. కలలు కనడం ద్వారా లోపల నుండి ఒక ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఉన్నత అవకాశాలు, ఆశయాలు కోసం మీ స్నేహితులతో, ఉపాధ్యాయులతో మాట్లాడండి అని సూచించారు. భవిష్యత్తు అవకాశాలపై ఒక చార్ట్ తయారు చేసి అందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలి, చదవాలి అన్నారు.

## సాధికారిత సాధించే వరకు.. బాల్య వివాహాలు వద్దు..

సాధికారిత సాధించే వరకు బాల్య వివాహాలు వద్దు అని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. కనీసం డిగ్రీ చేయాలని, ఫోన్ వినియోగం అంత అవసరం లేదన్నారు. చదువు మీద దృష్టి ఉండాలని, ఫోన్ వలన చదువు దృష్టి తగ్గే అవకాశం ఉందని చెప్పారు. మన జీవిత కాలంలో మొదటి 25 సంవత్సరాలు కీలకమైన దశ అని, ఈ దశలో అభ్యసన, జీవితానికి చక్కని పునాదులు వేస్తాయని అన్నారు. మొదటి 25 సంవత్సరాలు కష్టపడితే తరువాతి 75 సంవత్సరాలు ఆనందంగా జీవితం గడపవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగం చేయాలి.. ఎవరి మీద ఆధారపడకూడదు అని పేర్కొన్నారు. మహిళా సాధికారత రావాలి... మీ లైఫ్ లో మీకు అవసరమైన నిర్ణయం తీసుకోగలగాలని అన్నారు. బాలికలకు చదువు, ఉద్యోగం అవసరం అని చెప్పారు. ఆర్థిక శక్తి ఉంటే ఉండాలని అప్పుడే తెలిపారు. ఉన్నత స్థాయి సాధించి మిగిలిన వారికి మీరు స్ఫూర్తిగా ఉండాలన్నారు. లైంగిక వేధింపులు జరగవచ్చు... ధైర్యంగా ఎదురుకోవాలని సూచించారు. అటువంటి అంశాలను స్నేహితులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు తదితరులతో పాలు పంచుకోవాలన్నారు. విద్యార్థుల గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని... అచ్చట అభిప్రాయాలు పాలుపంచుకోవాలని సూచించారు. చదువుతో పాటు జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్స్) ఉండాలన్నారు. చదువు, జీవన నైపుణ్యాలు పెంపొందించుకొనుటకు పాఠశాల సరైన వేదిక అన్నారు. 10వ తరగతి విద్యార్థులు నయోమి, పవిత్ర, 8వ తరగతి విద్యార్థి అర్చన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పై మాట్లాడారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర రావు, మండల విద్యా శాఖ అధికారి ఎస్.ఎం.ఎం అబ్దుల్ కుదుష్, నాగేంద్రమ్మ, ప్రధాన ఉపాధ్యాయులు ఆనంద కుమారి, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేసిన కూటమి ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**




ఆధారంగా కాకుండా ఒక్కో పీజీ సీటును ఏడాదికి 9 లక్షల నుండి 29 లక్షలకు స్వయానా ప్రభుత్వమే అమ్మకానికి పెట్టడం ప్రతిభ గల పేద వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేయడమేనని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన 107, 108 జీ.వో.లను నాడు వ్యతిరేకించిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లు నేడు 107, 108 జీవోలను రద్దు చేయక పోగా వైద్య విద్యార్థులను నయవంచన చేశారని విమర్శించారు. 5 ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన 60 పీజీ సీట్ల లో సగం సీట్లు ఆలిండియా కోటాకు పోగా, మిగిలిన 30 సీట్లలో 15 సీట్లు పేమెంట్ సీట్లగా మార్చడం వలన రాష్ట్ర విద్యార్థులకు కేవలం 15 సీట్లు మాత్రమే మిగులుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంలో ప్రైవేట్ యాజమాన్యాలకు ఇప్పటికే ఒక్కొక్క కళాశాలకు 50 ఎకరాలకు పైగా భూములు, నిర్మాణంలో ఉన్న భవనాలు, అనుమతులను ఇచ్చిన %తీ%రాష్ట్ర ప్రభుత్వం నేడు రాబోవు 2 సంవత్సరాల పాటు వైద్యులు ఇతర సిబ్బంది జీతభత్యాలను చెల్లించడానికి అంగీకరిస్తూ 847 జీవోను విడుదల చేయడం ద్వారా ప్రజల సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడమేనని విమర్శించారు. ఒకవైపు 10 కళాశాలల నిర్మాణంకు అవసరమైన 5 వేలకోట్లను సమకూర్చలేమని పేర్కొంటూ మరోవైపు రెండు సంవత్సరాల పాటు వైద్య సిబ్బందికి జీత భత్యాలను ప్రభుత్వమే చెల్లిస్తామనడం వాళ్ల రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్లు కొరివి వినయ్ కుమార్, వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి లు ప్రసంగిస్తూ పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలను, విద్యార్థి యువజన సంఘాలను, సామాజిక, పౌర సంఘాలను ఆహ్వానించి ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సదస్సు లో భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందిస్తామని, ప్రజలను జాగృతులను చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి 590 జీవో రద్దు అయ్యేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు.

# విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి



**మొదటి పేజీ తరువాయి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0) మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందించారు. టెక్నాలజీని ఉన్నతికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చదివిస్తున్న ఉపాధ్యాయుని అభినందించారు. ఆత్మవిశ్వాసంతో సభలో మాట్లాడిన చిన్నారులను ప్రశంసించారు. ఒక విద్యార్థి సిఇఓ కావాలన్న సంకల్పాన్ని అభినందించారు. నెస్లీ కంపెనీ 20 బయో టాయిలెట్స్ ఇవ్వడాన్ని అభినందిస్తూ, మరింత మంది దాతలు పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చిన్నారులు డ్రగ్స్ కు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, పోలీస్ ఫోన్ నంబర్ల వంటి కనీస సమాచారం కలిగి ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1049 పాఠశాలలుతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, మార్షల్ ఆర్ట్స్, ఎక్స్పోజర్ విసిట్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల అభ్యాసన ప్రక్రియను తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులను ఆకట్టుకోవడానికి ఉపాధ్యాయులు విభిన్న బోధనా పద్ధతులు వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకత వెలికి తీయడం అవసరం అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సివి రేణుక మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలు వివరించారు.ప్రధాన ఉపాధ్యాయులు అనురాధ మాట్లాడుతూ పాఠశాల ప్రగతిని వివరించారు. పి.ఎం శ్రీ పాఠశాలగా ఉందని చెప్పారు. పదవ తరగతి పరీక్షలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. షేక్ రీహాన అనే జూనియర్ ఇంటర్ విద్యార్థి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రవేశ పెట్టడం ఆనందదాయకం అన్నారు. జాతీయ స్థాయిలో పోటీలకు శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. పాఠశాలలో నైతిక విలువలపై బోధిస్తున్న ఒక కథను 8వ తరగతి విద్యార్థి ఐశ్వర్య ఆత్మీయ సమావేశానికి హాజరైన అతిథులు, తల్లిదండ్రులకు వివరించారు. 3వ తరగతి చిన్నారి ఆంగ్లంలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి వసతులు సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా డబ్బు వృథా చేయరాదన్నారు. పాఠశాల విద్యార్థులు పాఠశాలలో నేర్పిస్తున్న మార్షల్ ఆర్ట్స్ ను ప్రదర్శించారు. పిఎం శ్రీ క్రింద రూ.15.58 లక్షలతో నిర్మించిన కెమిస్ట్రీ లాబ్ ను మంత్రి ప్రారంభించారు. మంత్రి మనోహర్, జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉప విద్యా శాఖ అధికారి జి.శాంతకుమారి, సర్వ శిక్షణ అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంఈఓలు లక్ష్మీనారాయణ, జయంతి బాబు, సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కనకాల నాగభూషణం, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డా. ధూళిపాళ్ల భరత్ కుమార్‌కు
# జాతీయ స్థాయి గౌరవం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** "ఐ. ఎం. ఏ.పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డా. ధూళిపాళ్ల భరత్ కుమార్ కు జాతీయ స్థాయి గౌరవం" ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ ఎం ఏ) జాతీయ కార్యాలయం నుండి జాతీయ కార్యదర్శి సర్బారీ దత్త ప్రకటించిన ఐ. ఎం. ఏ. పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డా. ధూళిపాళ్ల భరత్ కుమార్ "2025" అవార్డుకు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న శాఖాధ్యక్షుల్లో విశిష్ట నాయకత్వం, సభ్యుల సమన్వయం, శాఖ అభివృద్ధిలో చూపిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రకటించడం జరిగింది. ఇది పిడుగురాళ్ల శాఖకు గర్వకారణమైన విజయంగా నిలిచింది. అవార్డు ప్రధాన కార్యక్రమం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ 2025 86వ వార్షిక సెంట్రల్ కౌన్సిల్ మీటింగ్ డిసెంబర్ 27 సా. 5:00 6:30 వేదిక : క్లబ్ 07 , ఆఫ్ సర్దార్ పటేల్ రింగ్ రోడ్ , షెల , అహ్మదాబాద్ -380058, గుజరాత్.

**డా.ధూళిపాళ్ళ భరత్ కుమార్ గారి స్పందన:**

"ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం నా.. ఒక్కనిది కాదు, మా ఐ. ఎం. ఏ. పిడుగురాళ్ల శాఖ సభ్యులందరి కృషి, నిబద్ధత, ఐక్యతకు నిదర్శనం. మా శాఖను జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. అవార్డు గురించి ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా మోడ్రన్ మెడిసిన్ సేవలు, సంఘ సేవ, నాయకత్వంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన శాఖాధ్యక్షులకు ప్రదానం చేయబడుతుందన్నారు.



## పల్నాటి చరిత్రను కాపాడుకోవాల్సిన
# అవశ్యకత మనందరిది

**మొదటి పేజీ తరువాయి**

సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు సహకారం తో దేవాలయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని, అదేవిధంగా మరుగునపడిన పల్నాటి చరిత్రకు పునర్ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయటం జరుగుతుందన్నారు.పల్నాటి చరిత్ర అభివృద్ధి కి మనమందరం కృషి చేయాలని జంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పిడుగురాళ్ల జెడ్పీటీసీ జంగా కోటయ్య,పల్నాడు అభివృద్ధి కమిటీ సభ్యులు, కౌన్సిలర్ షేక్ షరీఫ్, బెహరా శ్రీనివాసరావు,తెదేపా సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు,నర్రా పుల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునగా నిమ్మయ్య, కొప్పుల గిరి గోళ్ళ నారాయణ, గోళ్ళ వెంకటేశ్వరరావు,ఐనాల శ్రీ రాములు, టంటం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు నగరంలో
# తిరుప్పాణాళ్వార్ తిరునక్షత్ర వేడుకలు

**మొదటి పేజీ తరువాయి**

కళాకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ దువ్వి రామారావు మాట్లాడుతూ, ప్రతి పేదకళాకారుడికి ఆర్థికపరంగా అండగా ఉంటామని, హరిదాసులందరికీ కళాకారుల పెన్షన్ ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు, తిరుప్పాణీయం ఆచార్యులు శ్రీమాన్ శ్రీనివాస పెరుమాళ్ మాట్లాడుతూ " రాష్ట్రంలోని హరిదాసులందరూ ఒక తాటిపైకి వచ్చి, కళాకారుల గుర్తింపు కై పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ గెజిట్ లో " నిత్యదాసులు" అనే పేరు నమోదు చేయాల్సిన అవసరం ఉందని, దానికోసం సంఘటిత పోరాటం త్వరలో ప్రారంభమవుతుందని తెలియజేశారు.

## జడ్పీహెచ్ఎస్ బాలికోన్నత పాఠశాలలో మరుగుదొడ్లను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల లో పది లక్షల సి ఎస్ ఆర్ నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన మరుగు దొడ్లను ప్రజాప్రతినిధులు ప్రారంభిం చారు. ముందుగా ప్రాంగణంలో ఉ న్న సరస్వతి దేవి విగ్రహానికి పూలమా లలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచి బి. ఖుషి భాయ్, ఏఎంసి చైర్మన్ ఉన్న ఝాన్సీ రాణి, మండల టిడిపి అధ్యక్షురాలు కేసం నేని శ్రీ అనిత, తాసిల్దార్ ఐ.సునీత, ఎంఈఓ కే.శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం. ఎస్. శోభ దేవి, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, నెస్లే కంపెనీ ప్రతినిధులు, తల్లిదండ్రులు విద్యార్థు నులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్మండి




**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మండలం లోని పెదరావూరు గ్రామంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై డీఎం కె.తులసి, జిడీసీఎంస్ బీఎం హరిగోపాల్ శుక్రవారం సందర్శించారు. రైతులను కలిసి మాట్లాడారు. రైతులందరు ధాన్యం ప్రభుత్వానికి అమ్మాలని కోరారు. ధాన్యం అమ్మిన 24 గంటలలోగా మీ అకౌంట్ లో డబ్బులు పడేవిధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. దళారులకు అమ్ముకుని నష్టపోవద్దని సూచించారు. విపత్తులు సంభవించిన సమయం లో ధాన్యం తడిచిపోకూడా ప్రభుత్వం ఉచితంగా టార్పాలిన్ పట్టాలు అందిస్తున్నదని రైతులకి తెలిపారు.ధాన్యం లోడింగ్ జరిగిన లారీ లా వెయింగ్ స్లిప్ లు తనిఖీ చేశారు.

## కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కమీషనర్



**తెనాలి మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పట్టణంలోని నాలుగవ వార్డులో శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. అడుసుమిల్లి వారి వీధిలో జరుగుతున్న నూతన కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులో ఉన్న కంపోస్టు యార్డును పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## పిల్లలను క్రమశిక్షణతో పెంచే బాధ్యత తల్లిదండ్రులదే




**తాడికొండ మేజర్ న్యూస్ :** విద్యార్థులను వారి తల్లిదండ్రులే క్రమశిక్షణగా పెంచాలని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు తాడికొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల నందు మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకి పూలమాలలు వేసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు హాజరవుతున్నది లేనిది గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా చూస్తూ ఉండాలని, 75% హాజరైతేనే ప్రభుత్వ అందజేసే తల్లికి వందనం నికి అర్హులవుతారని ఆయన అన్నారు.క్రమశిక్షణతో విద్య నేర్చుకుంటే దేశాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, పేరెంట్స్ వారి పిల్లలను పాఠశాలకు సక్రమంగా వెళ్లే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి శారద గురుకుల పాఠశాల అధ్యాపకులు పలువురు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. శుక్రవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో ఎంపీఎంసీ పరిధిలో ఉన్న సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ అధ్యక్ష వహించారు. నేతాజీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు వివిధ రకాల భూముల్లో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేయడం జరిగిందని అన్నారు. ఆ వాగ్దానం మేరకు ఇప్పటివరకు కేవలం 3000 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంకా నియోజకవర్గంలో 17,000 మంది వివిధ రకాల భూముల్లో ఇల్లు వేసుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాళ్లందరికీ పట్టాలు ఇచ్చే ప్రక్రియను ఇంకా మొదలు పట్టలేదని అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం ఆరు నెలలు గడిచిందని చెప్పారు. ఇంకా ప్రక్రియ ప్రారంభించక పోతే ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 20,000 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇస్తానని వాగ్దానం చేయడం జరిగిందని అన్నారు. ఆ వాగ్దానం మేరకు పక్రియ కూడా ఇంతవరకు ప్రారంభించలేదని అన్నారు. ప్రారంభించకపోగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి స్థలాలు ఎక్కడున్నాయని అధికార పార్టీ నాయకులు ప్రశ్నించడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వం పరిశీలిస్తే ఎం.టి.ఎం.సి పరిధిలో కనపడతాయని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం మరమ్మలు చేయడానికి నిధులు కేటాయిస్తానని ఇంతవరకు కేటాయించలేదని అన్నారు. టిడ్కో గృహాలలో ఉన్న ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దోమల బెడదతో అక్కడున్న నివాసితులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. తాగునీరు కూడా సక్రమంగా అందడం లేదని అన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం రవి, బి వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, జెవి రాఘవులు, డి వెంకట్ రెడ్డి, పి బాలకృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, డి శ్రీనివాస్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఉత్తమ విద్యావిధానం ఏపీలో రూపుదిద్దుకుంటోంది

- కూటమి ప్రభుత్వం 18నెలల్లో ప్రభుత్వబడుల దశ మారుతోంది
- జగన్ పాలనలో అధోగతిపాలైన ప్రభుత్వ బడులకు కొత్తజీవం
- విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ సంస్కరణలతో కొత్త మార్పులు
- మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**వినుకొండ మేజర్ న్యూస్ :** దేశంలోనే ఉత్తమ విద్యావ్యవస్థగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రూపుదిద్దుకుంటోందని స్పష్టం చేశా రు వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం 18నెలల పాలన, మంత్రి లోకేష్ శ్రద్ధ, సంస్కరణలతో ప్రభుత్వ బడుల దశ మారుతోందని తెలిపారు. జీవో 117 వంటి అరాచక నిర్ణయాలతో జగన్ పాలనలో అధోగతి పాలైన ప్రభుత్వ విద్యకు ఈ మార్పు లతో కొత్తజీవం పోసినట్లైందన్నారు. జరుగుతున్న మార్పులను పేరెంట్ – టీచర్ మీటింగ్‌ల ద్వారా ఆ పురోగతి మొత్తం విద్యార్థుల తల్లిదండ్రుల ముందు పెడుతున్నట్లు చాలా సంతోషంగా ఉందన్నారు. వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, చీకటీగలపాలెం ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల మధ్య కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్నివిధాల ధ్వంసమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ తిరిగి గాడిన పెడుతున్నారన్నారు. బ్యాగులు, బూట్లు, కిట్లపై ఫోటోల పిచ్చిలేకుండా రాజకీయాలకు దూరంగా విద్యావ్యవస్థకు సరికొత్త రూపునిస్తున్నారన్నారు. బెస్ట్ టీచర్లుగా ఎంపికైన వారిని సింగపూర్ పంపించి శిక్షణ చాలా మంచి విషయం అని, అదేస్ఫూర్తితో వినుకొండ నియోజకవర్గంలో బెస్ట్ టీచర్లుగా వచ్చేవారిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా సొంత ఖర్చు లతో సింగపూర్ పంపిస్తామన్నారు. అలానే 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులకు రాష్ట్రస్థాయి టాపర్‌కు రూ.3 లక్షలు, జిల్లాస్థాయిలో రూ.2లక్షలు, నియోజకవర్గ స్థాయిలో రూ.లక్ష అందిస్తా మన్నారు. నియోజకవర్గంలో సగటు మార్కుల్లో ముందున్న స్కూళ్లకు ఉత్తమ స్కూల్ అవార్డ్, రూ.లక్ష ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఆటల్లో స్కూల్స్‌ను ముందు ఉంచే పీఈటీలకు కూడా రూ. లక్ష చొప్పున ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఉపాధ్యాయుల మధ్య ఐకమత్యం పెంచడాని కే బెస్ట్ స్కూల్స్ విధానం తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం ద్వారా స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పిం చడంతోపాటు టీచర్లలో ఐక్యత, బోధన ప్రమాణాల పెంపు కోసం ఎన్నోవిధాల కృషి జరుగుతోం దన్నారు. అందులో భాగంగానే ఖర్చుకు వెనకాడకుండా ప్రతిచోట డిజిటల్ క్లాస్ రూమ్‌లు తెస్తున్నామని, రాష్ట్రం మొత్తం 590మార్కులు దాటిన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ రూ.20 వేలు ప్రోత్సాహం ఇవ్వడం చాలామంచి విషయమన్నారు. అలానే పాఠశాలల్లో కొత్త ఇస్తున్న హోలిస్టి క్ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా చదువుతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యంపైనా దృష్టి పెట్టే అవకాశం వచ్చిందన్నారు. తల్లికి వందనం ద్వారా ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.15 వేల సాయం చేయడం తమ ప్రభుత్వం చిత్తశుద్ధి నిదర్శనమన్నారు. చదువులతో పాటు ఆటల్లోనూ విద్యార్థులను ముందు ఉంచేందుకు ప్రతిస్కూల్‌లో పీఈటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువుల సూచనలే విద్యార్థుల బంగారు భవిష్యత్తు

### – మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర




**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి గురువుల సూచనలు పాటించి నడుచుకుంటే వారికి బంగారు భవిష్య త్తు సొంతమవుతుందని మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకుడు రంగిశెట్టి నరేంద్ర (బాబి) పేర్కొన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న మునిసిపల్ స్కూల్ (బి.ఆర్) లో శుక్రవారం మెగా టీచర్స్ – పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు మాటలు విని క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం పై మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, శివాలయం ట్రస్టు బోర్డు మెంబర్ సుఖమంచి గిరి, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడిగిరి సుధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రపంచ మట్టి దినోత్సవం పురస్కరించుకుని అవగాహన ర్యాలీ

**తెనాలి మేజర్ న్యూస్ :** ప్రపంచ మట్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని జేఎంజేఎం మహిళా కళాశాల వ్యవసాయ విభాగం విద్యార్థినులు అంగలకుదురు సెంటర్ వద్ద అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మట్టి, ఆరోగ్యం, భూసార సంరక్షణ, నీరు మట్టి సమతుల్యత ప్రాధాన్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. మన్ను, మన సంపద, దాన్ని కాపాడటం మన బాధ్యత, భూమిని ప్రేమిస్తే భవిష్యత్తు పచ్చగా ఉంచాలి వంటి నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ డాక్టర్ శాంత ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ వ్యవసాయం భవిష్యత్ ఆరోగ్యకరమైన మట్టిపైనే ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టిని సంరక్షించే చర్యల్లో పాలుపంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విభాగ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆత్మీయంగా జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్




**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం గరికపాడు గ్రామంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల యొక్క సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులను విద్యార్థులు ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది దానికి తల్లిదండ్రులకు పిల్లలు స్కూల్లో నిర్వహిస్తున్నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కర్రసాము యోగ కోలాటం స్వాగత నృత్యాలతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలకడమే కాకుండా ఈ కార్యక్రమాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు జరిగింది దాన్ని ఉద్దేశించి తల్లిదండ్రులు మాట్లాడుతూ గతంలో గవర్నమెంట్ స్కూల్ లకు పిల్లలను పంపించడానికి భయపడే వాళ్ళమని ఇప్పుడు ఇలాంటి తల్లిదండ్రుల మీటింగ్ జరగటం వల్ల తల్లిదండ్రులను ఉపాధ్యాయులకు దగ్గర చూసిన తరువాత స్కూలుకు పంపించటం మాకు చాలా సంతోషంగా ఉందని స్కూల్లో ఉన్న పిల్లలకు ఉపాధ్యాయులు క్రమశిక్షణగా ఎలా ఉండాలో నేర్పడమే కాకుండా ఎయిడ్స్ పై అవగాహన బాడీ పార్ట్స్ పై అవగాహన నేర్పడమే కాకుండా సొంతంగా వాళ్లను వాళ్ళు రక్షించుకోవడానికి కర్ర సాము ఆరోగ్యపరంగా రక్షించుకోవడానికి యోగ ఇలాంటివి నేర్పడం వల్ల పిల్లలలో చదువుకోవాలని ఆసక్తి పెరగడమే కాకుండా బడికి రావాలన్న ఆసక్తి కూడా పెరుగుతుందని తల్లిదండ్రులు కొనియాడారు ఇలా మా పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నటువంటి స్కూల్ హెడ్మాస్టర్ వాణిశ్రీ ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా హెడ్మాస్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ ఈ స్కూలు హెడ్మాస్టర్ గా పనిచేయటం నాకు చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా గత ప్రభుత్వం తోటి పోల్చుకుంటే ఈ ప్రభుత్వము మాకు కావాల్సిన పుస్తకాలు కానీ ఆట వస్తువులు కానీ విద్యార్థులకు సులభతరంగా విద్యార్థులకు మేము చెప్పే పాఠాలు చేరే విధంగా బొమ్మల రూపంలో చేసి పంపించడంలో గాని ఈ ప్రభుత్వం చాలా బాగా పనిచేస్తుందని నాకు సహ ఉపాధ్యాయులు అందరూ సహాయ సహకారాలు అందిస్తున్నారు కాబట్టే నేను ఈ స్కూలు అభివృద్ధి చేస్తున్నానని అదేవిధంగా నాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ పెద్దలకు పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం కు ఎమ్మెల్యే యరపతినేని రాక




**పిడుగురాళ్ల ,మేజర్ న్యూస్:** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామ సమీపంలో వేం చేసి వున్న శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ఆవరణ నూతనంగా నిర్మించిన శ్రీ బ్రా మరి అచ్చాదన మండపం, దే వాలయం చరిత్ర శిలాఫలకం ప్రారంభోత్సవం నకు గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు , మండది వంశ స్తులు, వంశపారం పర ధర్మ కర్తలు తెలిపారు.

## సైడ్ కాలవలు శంకుస్థాపన చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లు పాతూరు లో ముస్లిం బజార్ నందు సైడ్ కాలవలు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు ఈ సందర్భంగా నకరికల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల ఆవుల రాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి ఈ బజారు సైడ్ కాలువలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం మాజీ మంత్రివర్యులు సత్తనపల్లి శాసనసభ్యు కన్నా లక్ష్మీనారాయణ మాజీ ఎంపీపీ నాగోతు శౌరయ్య దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవతో ఈరోజు సైడ్ కాలువలకు నిధులు కేటాయించే విధంగా చేశారని ఆయన అన్నారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ముందు ఉంటుందని ఆయన తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తిరుమల శెట్టి వెంకట్రావు. మైలవరపు కాశి. మైనార్టీ నాయకులు జమీందారు సుభాని. పిట్ట మల్లి వెంకటేశ్వర్లు. డీలర్ కాసిం సంగుల నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## మెగా పీటీఎం కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద







**నరసరావుపేట మేజర్ న్యూస్ :** బడిపిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమం నరసరావుపేట నియోజక వర్గంలో అత్యంత ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం నరసరావుపేటలో పిటీఎం 3.0 నిర్వహించిన పాఠశాలలు తిలక్ మెమోరియల్ హైస్కూల్, శ్రీ అంబేద్కర్ మున్సిపల్ హైస్కూల్ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ శంకర్ భారతిపురం జడ్ పి హైస్కూల్ లో పలు ప్రభుత్వ స్కూళ్లలో జరిగిన కార్యక్రమాల్లో శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశా లల్లో నిర్వహించిన పిటీఎం 3.0 కార్యక్రమాలు ఒక పండగ లాగా నిర్వ హించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. విద్యా ర్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చూపిన దిశాని ర్దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను వికసిత్ రాష్ట్రంగా తీర్చిది ద్దేందుకు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని అన్నారు. ఈ మెగా పీటీఎం 3.0 కార్యక్రమం ద్వారా ప్రతి తల్లిదండ్రులతోనూ నేరుగా మాట్లాడి, వారి సలహాలు, సూచనలు తీసుకుంటు న్నాం. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, ప్రభుత్వం ఒక్కటై పనిచేయాల్సిన సమయం ఇది. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలనూ అత్యాధునిక స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమాలకు వేలాది మంది తల్లిదండ్రులు హాజరై, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభ, ఇంగ్లిష్ మీడియం అమలు, డిజిటల్ తరగతులు, టాయిలెట్ల నిర్మాణం వంటి అంశాలపై ఎమ్మెల్యేతో సుదీర్ఘంగా చర్చించా రు. మీ పిల్లలు రేపటి భారత పౌరులు వారి కలలు నెరవేర్చే బాధ్యత మనందరిదీ అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం




**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని జడ్పిహె చ్ఎస్ బాలుర పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం జరి గింది .సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ రత్న.రాణి అధ్యక్షత వహించగా నాయకులు అధికారులు తల్లిదండ్రులు హాజరైనారు .పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే .శ్రీనివాసరావు, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, తెలుగు నాడు నియోజకవర్గం అధ్యక్షులు వల్లూరు నరసింహ రావు ,దేవరపల్లి చంటి, పాఠశాల చైర్మన్ పులివర్తి రమేష్, విశ్రాంత ఉద్యోగి కొండా నాయక్ ,హనుమాన్ నాయక్ ,టి .ఏడుకొండలు, పి రాజేష్ ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం విద్యార్థులు పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.

## జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలి కో న్నత పాఠశాలలో శుక్రవారం మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. సమావేశమునకు మండల ప్రజాప్రతితులు హాజరై విద్యార్థు నులకు ప్రభుత్వం విద్య కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలను వివరించారు .సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి అధ్యక్షత వహించగా ఎంపీపీ షేక్ జబీన్ ,ఏఎంసీ చైర్మన్. ఉన్నం ఝాన్సీ రాణి, టిడిపి అధ్యక్షాలు కే.సంనేని శ్రీ అనిత పాఠశాల చైర్మన్ పి. మహాలక్ష్మి ఉపాధ్యాయులు దుర్గా భవాని, ప్రసూనాంబ, అరుణ ,ఉమాదేవి, గీతా లక్ష్మీ, శ్రావణి, శివపార్వతి, శివశంకర్, నాగేంద్రమణి ,సునీత, శ్రీనివాస చక్రవర్తి, సురేష్ ,విద్యార్థు నులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జాతీయాలోక్ అదాలత్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ పర్సన్ కం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ టి ప్రవళిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. న్యాయవ్యవస్థ అందరికీ చేరేలా, వేగవంతమైన అన్యాయం అందేలా, దేశవ్యాప్తంగా లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ లోక్ అదాలత్ రోజున రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద పరిహార దావాలు, బ్యాంకు కేసులు, విద్యుత్, ఇతర ఫ్రీ లిటిగేషన్ కేసులు తదితర వివాదాలను తక్కువ సమయంలో తక్కువ వ్యయంతో పరిష్కరించుకోవచ్చునని సూచించారు. కేసులు ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, పరస్పర రాజీ పడదగ తమ సమస్యలను ముగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఆదేశానుసారం పల్నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లాలోనే అన్ని కోర్టుల్లో ఒకేసారి లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థుల సమగ్ర వికాసమే మెగా పిటి ఎం లక్ష్యం



మండల ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు.

మెగా పిటిఎం కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపిడిఓ పి రత్నం, తహశీల్దార్ నగేష్

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పాఠశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడం, విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా మెగా పిటీఎంలను ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ముప్పాళ్ల మండల పరిధిలోని చాగంటి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సానుకూల దృక్పథం మెరుగుపరిచేందుకు ఈ సమావేశాల దోహదపడతాయన్నారు విద్యార్థుల సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలియజేశారు 10వ తరగతి పరీక్షల పై చర్చించారు. ఎంపీడీవో పీ రత్నం, తహసిల్దార్ నగేష్ లు ప్రసంగించారు. కేజీబీవీఎస్ఓ ఝాన్సీ స్నృహల్లత, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పిటిఎం కార్యక్రమాలు జరిగాయి. పాఠశాల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల్లోని ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## నకరికల్లు,మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాలు



**నకరికల్లు మేజర్ న్యూస్ :**నకరికల్లు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మం డల అధికారులు వివిధ పార్టీ నాయకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు స్కూల్లలో విద్యార్థులచే ఆటపాటల కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకొని రావాలని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు నాణ్యమైన చదువు భోజనం కార్యక్రమం బట్టలు తో పాటు విద్యార్థులకు పుస్తకాలు ఇలాంటి ఎన్నో ఉచితమైన వస్తువులు అందజేస్తున్నారని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీయ్య' ఎమ్మార్వో కె పుల్లారావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేల్పుల ఆవుల రాజు . సొసైటీ అధ్యక్షులు తిరుమల శెట్టి వెంకటరావు. కూరపాటి లక్ష్మి పూర్ణచంద్ర. జవాజి వెంకటసుబ్బయ్య. మాజీ సర్పంచ్ సాంబయ్య. తిరుమల శెట్టి సాంబశివరావు. బదుల నాగేశ్వరావు. బత్తిన శ్రీనివాసరావు. స్వామి మాస్టర్. బాలాజీ మాస్టర్. నాగేశ్వరావు మాస్టర్. తదితరులు పాల్గొన్నారు

## గుండ్లపాడులో ఘనంగా మెగా పేరెంట్స్ 3.0 కార్యక్రమం



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామం నందు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ 3.0 కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. విద్యా ప్రమాణాలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి గ్రామస్థులు, తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు, పాఠశాల నిర్వహణ సమితి సమన్వయంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు స్థానిక టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్థానిక టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.., మెగా పేరెంట్స్ 3.0 కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సమన్వయం మరింత బలపడుతుందన్నారు. ప్రభుత్వ విద్యను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను పంచుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల చేపడుతున్న చర్యలను అభినందించారు. కార్యక్రమం హర్షాతిరేకాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## పుస్తకం ఓ మంచి స్నేహితుడు మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** పుస్తకాలు ప్రతి మనిషి జీవితంలో భాగం కావాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. విశాలాంధ్ర పబ్లికేషన్స్ గుంటూరు ఆధ్వర్యంలో జరుగుతున్న పుస్తక మహోత్సవాన్ని మాణిక్యవరప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పబ్లికేషన్స్ వారు ఎన్నో మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచారన్నారు.పుస్తకాలు చదవటం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చన్నారు. అంతేకాకుండా ఎంతో మానసిక అనారోగ్యం ఏర్పడుతుందన్నారు. మానసిక ఆనందం కలగాలంటే కేవలం పుస్తక పఠనం వల్లనే జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ వెల్లడించారు. అన్ని రకాల సాహిత్యం పుస్తకాలు విశాలాంధ్ర బుక్ హౌస్ లో ఉంచారని తెలిపారు. పుస్తక ప్రియులంతా ఈ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ గారు, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్ , సోషల్ యాక్టివిస్ట్ సంజీవరెడ్డి , దళిత నాయకులు సముద్రాల కోటేశ్వర పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు : తహసిల్దార్



**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, తహసిల్దార్ కిరణ్ కుమార్, విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడిన అధికారులు, పిల్లల చదువుపై నిరంతరం చొరవ చూపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమావేశం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరించుకోవడం ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని పరిశీలించి, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. తరువాత విద్యార్థులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గట్ల అరుణ కోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు సహా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : యాగంటి






**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణంలో ఒక్కటీ రెండో వార్డులకు సంబంధించి ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్లో ప్రభుత్వం నిర్వహించే మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జున రావు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ,2029 నాటికి దేశంలో ఏపీ విద్య వ్యవస్థని నెంబర్-1 గా తీర్చిదిద్దటమే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అందుకు కావాల్సిన ప్రతి పనిని ముందుండి నడిపిస్తున్నారు అని వెల్లడించారు.విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచి వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో విద్యారంగాన్ని పెను మార్పులకు లోకేష్ నాంది పలికాడు అని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల వల్ల ప్రభుత్వ స్కూల్స్ ప్రైవేట్ స్కూల్స్ కి దీటుగా ఎదిగాయని 2025 పదవ తరగతి ఫలితాలు అందుకు నిదర్శనమని వెల్లడించారు..పల్నాడు జిల్లాలోనే పదో తరగతి ఫలితాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించింది ఒప్పిచర్ల గ్రామ విద్యార్థిని 598 మార్కులు సాధించింది అనిఅనిమార్కులు సాధించింది అని గుర్తు చేశారు... నారా లోకేష్ బాబు తీసుకువచ్చిన మార్పులు వల్ల 2025 పదో తరగతి పరీక్షలు ఫలితాలు ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అని గుర్తు చేశారు..కొడుకుతో సమానంగా కూతుర్ని కూడా చదివించాలని ఈరోజు మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా మహిళలు ముందంజలో ఉన్నారని కాబట్టి బాల బాలికల మధ్య వ్యత్యాసం చూపించకుండా ఉండాలని తల్లిదండ్రులని కోరారు..విదేశాలు కు ప్రభుత్వ టీచర్స్ ను పంపించి అక్కడ జరుగుతున్న విద్యావ్యవస్థని పరిశీలించి మంచి విద్యని మన రాష్ట్రంలో అమలుపరిచి మన రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులను ప్రపంచంలో అన్ని దేశాల విద్యార్థులకు పోటీపడేలా విద్యా బోధన చేయటమే నారా లోకేష్ ఆశయము అని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. విద్య రంగాన్ని పటిష్టం చేయటం కొరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేయడం జరిగిందని అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ నిర్వహిస్తుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు.. విద్యా ప్రమాణాలు పెంచడమే నారా లోకేష్ ముఖ్య ఉద్దేశం అని వెల్లడించారు.. ప్రతి స్కూల్లో చదువుకునే విద్యార్థి విద్యార్థులకు మధ్యాహ్నం పూట సన్న బియ్యంతో కూడిన పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతుందని అలాగే బుక్స్, యూనిఫామ్ షూస్, స్కూల్ బ్యాగ్స్ అన్ని రకాల స్టడీ మెటీరియల్ స్కూల్లోనే ఏర్పాటు చేయడం జరుగుతుంది అని వెల్లడించారు.. అలాగే తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15000 రూపాయలు తల్లి అకౌంట్లో వేయడం జరుగుతుందని అని భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయని విధంగా విద్య రంగానికి వేల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమే అని మెగా పేరెంట్స్ -టీచర్స్ మీట్ యాగంటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కేశవ రెడ్డి గారు, ఆవుల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ శాంత కుమారి గారు,కొమెర శివ గారు, వార్డు కౌన్సిలర్ గట్ల కోటిరెడ్డి గారు, గోబూరి ఏడుకొండలు, బచ్చు శ్రీను, గోలి వెంకటేశ్వర్లు ,పిన్నంశెట్టి కృష్ణ, చెన్న, మరియు పిల్లల తల్లిదండ్రులు నెహ్రూ నగర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య బలోపేతానికి రాజీలేని సంక్షేమం




కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
పేరెంట్స్,టీచర్స్ మీట్ లో ఎమ్మెల్యే జూలకంటి

**దుర్గి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా బలోపేతానికి రాజీలేని సంక్షేమం అమలౌతుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శు క్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జూలకంటిని ఉపాధ్యాయులు విద్యార్థులు సాధరంగా ఆహ్వానించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, మెడికల్ క్యాంపును పరిశీలించారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దటంలో బాధ్యతారాహిత్యం తగదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు. చరిత్ర చాటి చెప్పేలా దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. పాఠశాలల మౌలిక వసతులకు గతంలో ఎన్నడూలేని విధంగా నిధులు కేటాయించి, మౌలిక వసతులను పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. నైతిక విలువలతో విద్యార్థులు విద్యలో ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల బాటలు వేస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** వాహనదారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి రాఘవరావు అన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన వాహనాల తనిఖీలు నిర్వహించారు. పలు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు ప్రయాణించడం, అధిక శాతం మైనర్లు ద్విచక్ర వాహనాలను అధిక స్పీడుతో నడపడం, పాఠశాలకు పిల్లలను తరలించే క్రమంలో ఒక్కో బండి పై ము గ్గురు, నలుగురిని ఎక్కించుకొని తీసుకువెళ్లడం గమనించారు. లైసెన్స్ లేకుంటే రూ. 14,500 వరకు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని ఎంవీఐ హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహ నాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సుమారు 17 వాహనాలకు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

## దత్తుడికి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు



**కారంపూడి మేజర్ న్యూస్ :** శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో కొలువుదీరిన శ్రీ ధన మల్లికార్జునస్వామి వారి ఆలయంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అభిషేకాలతో స్వామివారిని సేవించారు. ఆలయ వేదపండితులు ఎమ్మెల్యే ను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించి.., సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరు పుల్లయ్య దంపతులు, మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధలైన వృద్ధులకు, చిల్డ్రన్స్ కి నిత్యవసరాల సరుకులను అందజేసిన ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ యూనిట్ ఆద్వర్యంలో వారం రోజుల స్పెషల్ క్యాంప్ లో భాగంగా కనపర్రు గ్రామంలో శుక్రవారం అనాధలైన వృద్ధులకు మరియు చిల్డ్రన్స్ కి హెల్పింగ్ హాండ్స్ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి నాగమల్లేశ్వర రావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అమ్మ,నాన్నల ప్రేమాలయ అనాధ వృద్ధాశ్రమ ఫౌండర్ కూచి ధనుంజయ్ పాల్గొని సమాజంలో ఆదరణ లేక, నిలువ నీడ కోల్పోయిన వృద్ధులకు సహాయం చేసిన ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎన్. ఎస్ యూనిట్ మరియు కళాశాల యాజమా న్యానికి హృదయ పూర్వకముగా ధన్యవాదము లు తెలియజేసారు. వృద్ధులు మరియ దివ్యాం గులు మా ఆశ్రమం లో 52 మంది ఉన్నారని, వారికి అవసరమయ్యే 10,000/- రూపాయలు విలువగల దుప్పట్లు, నిత్యావసరాలు, పండ్లు మరియు బియ్యాన్ని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల వారు అందజేసారని ఆశ్రమ నిర్వాహ కుడు ధనుంజయ్ తెలిపారు. అలాగే కనపర్రు శివారు మైనంపాడులో ఉన్న నీడీ ఇల్లిటరేట్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ (నైస్) అనే పాఠశాలను సందర్శించి, వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు ఉచిత మరియు నాణ్యమైన విద్యనం దిస్తున్న సంస్థ నిర్వాహకుల్ని అభినందించి, విద్యార్థులకు పెన్నులను బహుకరించామని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధర రావు తెలియ జేసారు. ఈ కార్య క్రమానికి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్.మస్తాన్ షరీఫ్, ఐ.ఐ.సి కన్వీనర్ డా. షేక్. ముజీర్, కనపర్రు గ్రామ ప్రజలు, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చిప్స్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ మరియు విమెన్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళల సమగ్ర అభివృద్ధి, భావోద్వేగ సమతుల్యత, వారి భద్రత మరియు పోష్ యాక్ట్ అనుసరణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది అని ప్రిన్సిపాల్ డా॥ఎస్.విద్యాధర తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకోలాజిస్ట్ సీతా మహాలక్ష్మి జెట్టి, ముఖ్యఅతిధిగా వచ్చారు. అంతేకాకుండా, సమగ్ర అభివృద్ధి, భద్రత అంశాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక బాలికను శక్తివంతం చేయడం అంటే ఆమెకు కేవలం విద్య ఇవ్వడం మాత్రమే కాదు. ఆమె శారీరక ఆరోగ్యం, మానసిక ధైర్యం, నైతిక విలువలు, ఆర్థిక అవగాహన, నాయకత్వ నైపుణ్యాలు అన్ని రంగాలలో ఎదగడానికి అవకాశాలు ఇవ్వాలి. అమ్మాయిలు తమపై నమ్మకం పెంచుకునేలా, తమ సామర్థ్యాలను పూర్తిగా వెలికితీసుకునేలా కుటుంబం, పాఠశాల, సమాజం కలిసి కృషి చేయాలి. మానసిక స్థైర్యం ఒక అమ్మాయి విజయానికి బలమైన పునాది. ఈరోజు కాలంలో వచ్చే ఒత్తిడి, సందిగ్ధత, సోషల్ మీడియా ప్రభావం-ఇవన్నింటిని ఎదుర్కోవడానికి భావోద్వేగ అవగాహన, స్వీయ గౌరవం, ధైర్యం వంటి లక్షణాలు ఎంతో ముఖ్యమైనవి. బాలికలు తమ భావాలను అర్థం చేసుకోవడం, వాటిని వ్యక్తపరచడం, అవసరమైనప్పుడు సహాయం కోరడం నేర్చుకోవాలి. బాలికల భద్రత ఒక కుటుంబం మాత్రమే కాదు-మొత్తం సమాజపు బాధ్యత. వంటి అంశాలపై అవగాహన కల్పించ డం అత్యవసరం. భద్రత అంటే భయంతో జీవించడం కాదుబీ తెలివితో, అవగాహనతో, ధైర్యంతో ముందుకు సాగడం. ప్రతి సంస్థలో పూర్తి అవగా హన ఉండాలి. ప్రతి ఉద్యోగిని, ముఖ్యంగా యువతులకూ, సురక్షితమైన కార్యాలయ వాతావరణం గురించి స్పష్టంగా తెలియజేయాలి అన్నారు.

## విద్యా వ్యవస్థలో సమిష్టి జవాబుదారీతనం - ఎమ్మెల్యే కన్నా

- పిటీఎంతో మెరుగుపడనున్న ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమన్వయం
- అదనపు తరగతి గదులను ప్రారంభించి ప్రసంగించిన ఎమ్మెల్యే కన్నా





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** విద్యావ్యవస్థలో సమిష్టి జవాబుతారీతనాన్ని తీసుకువచ్చి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచి సరికొత్త వరవడిని తీసుకొచ్చేందుకే మెగా పిటిఎం లను నిర్వహిస్తున్నామని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన అదనపు గదులను ఆయన ప్రారంభించారు. ముందుగా స్కూల్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నుంచి స్టూడెంట్స్ కిడ్స్ వరకు నాణ్యత పెంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో అందిస్తున్నాం... గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా విద్యార్థులకు ఇచ్చే కిట్ల పై పార్టీ రంగులు చిహ్నాలు ఫోటోలు లేకుండా అందిస్తున్నామని "కన్నా" పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, విద్యాశాఖలో అమలు చేస్తున్న వివిధ సంస్కరణలను వివరించారు. తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేసి విద్యార్థుల అభ్యాస ప్రయాణంలో సమిష్టి జవాబుదారితనాన్ని పెంపొందించడానికి పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యంగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. పాఠశాలలను విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యే క ప్రణాళికలు రూపొందించారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్ సర్కారు బడుల రూప రేకల సంగతి అటు ఉంచితే గత ఐదేళ్లలో లక్షల మంది విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేసింది. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులపై వేధింపులు తగదు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గణపవరములోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనికి చేసిన సందర్భంలో ఉద్యోగులు ఎవరు లేకపోవుట వలన సంబంధిత ఉద్యోగులను సస్పెండు చేయవలసినదిగా వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ కి ఆదేశాలు జారి చేశారు. వారి అదేసముల ప్రకారము వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ కనీసం రికార్డులు, ప్రభుత్వ నిభందనలను గమనించకుండా అ రోజు సెలవలో ఉన్న ఉద్యోగులను కూడా కలిపి సస్పెండ్ చేసి తమ పై అధికారుల పట్ల విధేయత చూపినారు. కాని ప్రభుత్వ నిభందనల ప్రకారము ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పనివేళలు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటలకు వరకు మాత్రమె అని అ తరువాత డాక్టర్ కేవలం అత్యవసర పరిస్తితులలో ఫోను చేసినచో రావాల్సి ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ కి తెలియకపోవటం వైద్య శాఖ ఉద్యోగుల దురదృష్టమని ఘంటసాల శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎపియన్జిజి అధ్యక్షులు వ్యాఖ్యానించారు. ఆసుపత్రి పని వేళలుకుడా తెలియని అధికారులు క్రింద వైద్య శాఖ ఉద్యోగులు పనిచేయాల్సి రావటం ఉద్యోగుల పాలిటి శాపంగా అభివర్నిచారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగుల హాజరు నమోదు ఎఫ్ అర్ యెస్ రికార్డును పరిశీలించగా ఉద్యోగులలో 9 మంది ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విధులకు హాజరయినట్టుగా ఉందని. అ రిపోర్టును వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరిసీలించుకోన వచ్చుని, వారిలో ఒకరు నెల రోజుల క్రితం చైల్డ్ కేర్ లీవ్ క్రింద, ఇద్దరు వారం రోజుల క్రితం సెలవు పెట్టి సెలవులో ఉన్నారని, అ రికార్డులను పరిశీలించకుండా ది.3-12-25న విధులు నిర్వహించిన 9 మంది ఉద్యోగులను, సెలవులో ఉన్న 3 ఉద్యోగులను విధులలో లేరని గుడ్డిగా సస్పెండ్ చేయటం ఉన్నతాధికారుల విధి నిర్వహణలో చిత్తసుద్దిని తెలుపుతుందని పల్నాడు జిల్లా ఎపియన్జిజిఒ అడ్హాక్ కమిటి చైర్మన్ రామకృష్ణ తెలిపినారు. కనుక ఇప్పటికైనా రికార్డులను పరిశీలించి సస్పెండు చేసిన 12 మంది ఉద్యోగులను వెంటనే విదులలోనికి తీసుకోవాలని ఉద్యోగ సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఉద్యోగుల హాజరు నమోదు ఎఫ్ అర్ యెస్ రికార్డును, సెలవల ఉత్తర్వులను పరిశీలించాకుండ సస్పెండు ఉత్తర్వులు జారి అగుటకు కారణమైన ఉద్యోగులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోన వలసినదిగా ఎపియన్జిజి సంఘం, గణపవరం అధ్యక్షులు హనుమంత్ నాయక్ డిమాండ్ చేసినారు.

## ఆర్.వి.ఆర్ కు రెండు జాతీయ పురస్కారాలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** తమ కళాశాల రీసెర్చ్, ఇన్నోవేషన్ రంగాలలో సాధిస్తున్న జాతీయ స్థాయి విజయాలు తమ విద్యా ప్రమాణాలకు ప్రతిబింబమని ఆర్.వి.ఆర్, జె.సి.ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా॥రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా॥జగదీష్, కె.మద్దినేని పేర్కొన్నారు. ఇన్నోవేషన్ను ప్రోత్సహించే లక్ష్యంతో MoE's Innovation Cell, AICTE ఆధ్వర్యంలో విజయవాడలో ఇటీవల నిర్వహించిన ఐ ఐ సి. రీజనల్ మీట్ - 2025 లో దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థలు తమ వినూత్న ఆవిష్కరణలను, ప్రాజెక్టులను ప్రదర్శించాయి. ఈ సమావేశంలో ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ప్రదర్శించిన విశిష్ట ప్రతిభకు గాను ఉత్తమ పోస్టర్ ప్రదర్శన అవార్డు, ఉత్తమ ఇన్నోవేషన్ అంబాసడర్ అవార్డు అనే రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న కళాశాల అధ్యాపక బృందానికి కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థుల్లో ఇన్నోవేషన్పై అవగాహన పెంపొందించడంతో పాటు, అధ్యాపకులకు సాంకేతిక పరిశోధనలకు అవసరమైన సదుపాయాలు, పర్యావరణాన్ని కళాశాల నిరంతరం కల్పిస్తున్నదని సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా॥కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్, డి డైరెక్టర్ డా॥కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డా॥ఎన్.వి. శ్రీనివాసరావు, డా॥ఎమ్.వి.పి.చంద్రశేఖరరావు, డా॥శోభా, డా॥ఆర్.ఆఫీజ్ బాషా, డా॥సజ్జా రాధిక, డా॥ముద్దు ఆలపర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116




# పండగ లాగామెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఎంఈఓ 2

**మాచవరం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మాచవరం మండలంలోని 38 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ప్రతి పాఠశాల నందు పండుగ వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ద్వితీయ మండల విద్యాశాఖ అధికారి డి శ్రీధర్ జెడ్పిహెచ్పిఎస్, వేమవరం ఎంపీపీఎస్ ఆర్ఆర్, వేమవరం పాఠశాల నందు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతి పాఠశాల నందు ఎస్.ఎం.సి .సభ్యులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు మరియు తదితరులకు టి.ఎల్. ఎం.( క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు,జాదుయే ఫితార) స్పోర్ట్స్ కిట్టు, సైన్స్ ప్రాజెక్టు, ఎఫ్. ఎల్. ఎన్. కిట్లను ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు వివరించారు. ఆ తరువాత అందరూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం అందించడం జరిగింది. పలు గ్రామాల లో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 110 మంది విద్యార్థులకు డైరీలు పంపిణీ

## జనసేన పార్టీ మండల అధ్యక్షులు కిష్ణంశెట్టి గోవిందరావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం లింగంగుంట్ల అగ్రహారం కాలనీ నందు మండల పరిషత్ ఎలిమెంటరీ స్కూల్లో పేరెంట్స్ అండ్ టీచర్స్ ఆత్మీయ సమావేశం సందర్భంగా మా తండ్రి కిష్టంశెట్టి తిరుపతి జ్ఞాపకార్థం శుక్రవారం స్కూల్లో 110 మంది పిల్లలకు డైరీలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కిష్ణంశెట్టి గోవిందరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ గంగుల పెద్దిరెడ్డి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ రాజశేఖర్, స్కూల్ పేరెంట్స్ అండ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాంతాలాభివృద్ధితోనే ప్రగతి

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**దుర్గి మేజర్ న్యూస్ :** ప్రాంతాల అభివృద్ధితోనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రూ. 70 లక్షలు విలువ చేసే సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లకు శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమతాటిపై ముందుకు తీసుకుపోతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాటుపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీగా దర్శనమిస్తున్న నాయుడుపాలెం సచివాలయం







**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం నాయుడుపాలెం గ్రామంలో 11 గంటలైనా సచివాలయం కి అధికారులు రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి వివరాల్లోకెళ్తే నాయుడుపాలెం గ్రామంలో సచివాలయంలో 11 మంది సిబ్బందికి సంబంధించిన పేర్లు గోడ మీద ఉండటమే కానీ పని చేయడానికి ఎవరు సిబ్బంది సచివాలయంలో లేకపోవడం చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది నాయుడుపాలెం సచివాలయం సంబంధించి పక్కన తండాల వాళ్ళు పనిచేయించుకోవాలన్నా ఈ సచివాలయం మీదనే ఆధారపడి ఉంటారు పక్క ప్రాంతాల వాళ్ళు 11 గంటలు అయినా సచివాలయం దగ్గరికి అధికారులు ఎవరు రాకపోవడంతో ప్రజలు అసహనానికి గురి అవుతున్నారు అదే విధంగా మేము ఏదైనా సచివాలయం సిబ్బంది మీద కంప్లైంట్ చేయాలి అని అంటే ఇక్కడ కంప్లైంట్ బాక్స్ పెట్టకపోవడం మాకు చాలా ఇబ్బందిగా ఉందని ప్రజలు తెలియజేస్తున్నారు అక్కడున్న ప్రజలను ప్రశ్నించగా గతంలో కూడా ఇదే విధంగా సమయపాలన పట్ల నిర్లక్ష్యంగా ఉండేదని సమయానికి ఎప్పుడు సచివాలయం కొచ్చేవాళ్ళు కాదని ఏదైనా గట్టిగా ప్రశ్నించడానికి కూడా వీలు లేకుండా వాళ్లు మాట్లాడే వాళ్ళని ప్రజలు తెలియజేశారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి వాళ్లపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డ్యూటీ పట్ల నిర్లక్ష్యంగా ఉండే వాళ్ళని క్షమించకూడదని ప్రజలు కోరుతున్నారు.

# చింతపల్లిలో పర్యటించిన టిడి జనార్ధన్..!



**కారంపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా వారి ఇంటికి వెళ్ళి కొద్దిసేపు గడిపారు. అనంతరం శివరామయ్య, సాంబశివరావు గృహాలకు వెళ్లి, కుటుంబ సభ్యులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఇప్పటికైనా మారకుంటే జీవితాంతం ప్రతిపక్షంలోనే కూర్చుంటారని విమర్శించారు. ఆయన మాయమాటలు నమ్మి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని చెప్పారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్ట భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26న సిపిఐ శత వార్షికోత్సవాలని జయప్రదం చేయండి




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం కౌన్సిల్ సమావేశం జరుగునుందని సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవా రామ్ సత్యనారాయణ రాజు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సిపిఐ శత వార్షికోత్సవాలు డిసెంబర్ 26వ తేదీన ఘనంగా నిర్వహించాలని అదేవిధంగా ఈనెల 10వ తేదీన మార్కెట్ యార్డ్ వద్ద పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే ధర్నాలు రైతులందరూ పాల్గొనాలని మరియు 18వ తేదీన మెడికల్ కాలేజ్ దగ్గర సిపిఐ ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వమే నడపాలని కోరుతూ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావే శంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు ఎస్కేకే హుస్సేను తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య చిట్యాల శ్రీనివా స్ రెడ్డి రమేషు తదితరులు పాల్గొన్నారు.